GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 19-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

పదవులకోసం కాదు ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చా

ం అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ం పేదల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇవ్వాలి

ం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు క్రైమ్ మిర్రర్:

మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ఆలపించిన అనంతరం ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలోని నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న మునుగోడు, గట్టుప్పల్, మర్రిగూడ, నాంపల్లి, చండూరు మండలాలతో పాటు చండూరు

మిగతా 2లో

సమస్యల వలయంగా మహేశ్వరం మండలం...?


ం మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే సబితా సమీక్ష.!

ం హామ్ రోడ్లు ఎప్పుడు మొదలుపెడతారు.అధికారులకు సూటి ప్రశ్న...?

ం పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ సక్రమంగా అమలు చేయాలి..!


ం వేసవికి ముందే తాగునీరు, కరెంట్ సమస్యలు తీర్చండి -సబితా ఇంద్రారెడ్డి

ం ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు -ఎమ్మెల్యే



అనంతారం పంచాయతీ నిధులు రూ.12 లక్షలు ఎక్కడికి మళ్లాయి?

- ఎనిమిది నెలల్లో రూ.12 లక్షల ఖర్చు.. అభివృద్ధి పనుల జాడేది?
- 22 నెలల ప్రత్యేక అధికారి పాలనపై అనేక అనుమానాలు..
- ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లోకి ప్రజాధనం బదిలీ అయ్యిందా?
- ఒక్కో రూపాయికి లెక్క చెప్పాల్సిందే!
- బ్యాంకు స్టేట్‌మెంట్లు, జీఎస్టీ బిల్లులు, వోచర్లు బయటపెట్టాలి..
- జిల్లా అధికారుల సమగ్ర విచారణకు గ్రామస్థుల డిమాండ్



పదవులకోసం కాదు ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చా

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాలిటీలో ఎంపికైన మొత్తం 3,630 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.మండలాల వారీగా మునుగోడు మండలంలోని 28 గ్రామాలకు చెందిన 845 మంది, చండూరు మండలంలోని 19 గ్రామాలకు చెందిన 530 మంది, చండూరు మున్సిపాలిటీలోని 10 వార్డులకు చెందిన 293 మంది, మర్రిగూడ మండలంలోని 18 గ్రామాలకు చెందిన 785 మంది, నాంపల్లి మండలంలోని 32 గ్రామాలకు చెందిన 651 మంది పింఛన్ మంజూరు పత్రాలను అందుకున్నారు. వీరిలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి నూతనంగా పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో దాదాపు 90 శాతం మందికి పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. పింఛన్ల మంజూరులో ఎలాంటి రాజకీయ జోక్యం చేసుకోలేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ సొమ్ము పేదలకు, అర్హులైన రైతులకు చేరాలని, అనర్హులకు చేరకూడదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను ప్రస్తుత ప్రభుత్వం పునరావృతం చేయకూడదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ అని, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల ఆశయాలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన రూ.4 వేల పింఛన్ హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే అన్నారు. పింఛన్ రూ.2 వేల నుంచి రూ.5 వేలకు పెంచినా తప్పులేదని అభిప్రాయపడ్డారు. ప్రతి మండల కేంద్రంలో వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కోరారు. మునుగోడులో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించి ఆరు నెలలు గడుస్తున్నా నిధులు విడుదల కాక కాంట్రాక్టర్లు పనులు నిలిపివేసి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం అంటే కొడంగల్, మధిర నియోజకవర్గాలే కాదని, అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని కోరారు. కొడంగల్‌కు రూ.10 వేల కోట్లు కాదు, రూ.20 వేల కోట్లు ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని, అదే సమయంలో మునుగోడు నియోజకవర్గానికి కూడా తగినన్ని నిధులు కేటాయించాలని అన్నారు.ఎప్రజల కోసం బాధ్యతగా పనిచేయాల్సిన పదవుల్లో ఉన్నవారు వివక్ష చూపకూడదని, ముఖ్యమంత్రి తండ్రి పాత్ర పోషిస్తూ అన్ని నియోజకవర్గాలను సమానంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని పేర్కొన్నారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదని, ప్రజల కోసం, పేదలకు న్యాయం చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. తన కుటుంబం భగవంతుడి దయతో బాగానే ఉందని, ప్రజా సమస్యలపై ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడటం తన నైజమని అన్నారు. మంత్రి పదవి రాలేదనే కారణంతోనే మాట్లాడుతున్నానంటూ కొందరు ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను పట్టించుకోనని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని వెలికితీసి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్లే ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మూడేళ్ల పాలన అనంతరం తెలంగాణ ప్రజలు సంతోషంగా లేరని వ్యాఖ్యానిస్తూ, ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కలిగించేలా పాలన సాగించాలని కోరారు. తాను కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి విధేయుడినేనని, కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించకపోతే మరో కురుక్షేత్రం తప్పదని హెచ్చరించారు. ప్రజల సొమ్మును కాపాడే వ్యక్తినే తప్ప, ప్రజాధనాన్ని దోచుకునే వ్యక్తిని కాదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

సమస్యల వలయంగా మహేశ్వరం మండలం...?

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): రంగారెడ్డి జిల్లా:మహేశ్వరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి సుభాషిణి, తహశీల్దార్ చిన్న అప్పల నాయుడు, ఎంపీడీఓ శారదమ్మ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఆరా..

ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నిస్తూ, జాప్యం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు.రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సకాలంలో పరిష్కరించాలని, అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సబితా ఇంద్రారెడ్డి సూచించారు.





మృతురాలి కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం

నాంపల్లి మాజీ జెడ్ పి టి సి ఏవీ రెడ్డి

క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లి మండలం పరిధిలోని చిట్టంపాడు గ్రామంలో ప్రజాసేవలో పాలుపంచుకున్న మాజీ వార్డ్ సభ్యుడు అబ్బన బోయిన రమేష్ యాదవ్ మాతృ మూర్తి అబ్బనబోయిన ముత్తమ్మ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ జెడ్ పి టి సి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల 10,000/రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితోపాటు మాజీ చిట్టంపాడు సర్పంచ్ అబ్బన బోయిన చంద్రమౌళి, గ్రామ పెద్దలు యూపకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంటీ పునరుద్ధరణకు కృషి చేస్తా..

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా!

కుత్బుల్లాపూర్, నవంబర్ 18 (క్రైమ్ మిర్రర్): జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలోని హెచ్ఎంటీ మిషన్ టూల్స్ సంస్థను తిరిగి పూర్వవైభవానికి తీసుకురావడంతో పాటు కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు, ఓబీసీ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హామీ ఇచ్చారు. సంస్థ సమస్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర ఆర్థిక మంత్రి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. బుధవారం ఆల్ ఇండియా బీసీ ప్రధాన కార్యదర్శి అల్లం యాదయ్యతో కలిసి ఆయన జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలోని హెచ్ఎంటీ మిషన్ టూల్స్ యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎంటీ యూనియన్ నాయకులు, ఓబీసీ సంఘం ప్రతినిధులు సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం యూనిట్ జీటీఎం శ్రీకుమార్‌తో సమావేశమై సంస్థ ప్రస్తుత పరిస్థితి, పునరుద్ధరణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే హెచ్ఎంటీ చైర్మన్ రమేష్ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి సంస్థ పరిస్థితి, సమస్యలు, పునరుద్ధరణకు సంబంధించిన అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ హెచ్ఎంటీ సంస్థ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చొరవ తీసుకుంటానని, కార్మికులు, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన చర్యల కోసం సంబంధిత మంత్రులతో మాట్లాడతానని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు కృషి హెచ్ఎంటీలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమకు రావాల్సిన రిటైర్మెంట్ బకాయిలు ఇంకా అందలేదని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆర్. కృష్ణయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను కూడా ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి, పెండింగ్ బకాయిల చెల్లింపునకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీశైలం, సత్యనారాయణ, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ జీ, శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులు ఏఎన్ చారి, జాయింట్ సెక్రటరీ లచ్చయ్య, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ రతన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంబాబు, కోశాధికారి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ఓబీసీ అసోసియేషన్ నాయకులు మాదన్నతో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు.

18 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పోర్లగడ్డ తండా చెందిన నూతనంగా చేయూత పింఛన్లకు అర్హత పొందిన 18 మంది దివ్యాంగులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న మునుగోడు ముద్దుబిడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంగోత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జగరాం నాయక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మూడవత్ రాజు నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉదావత్ దశరథ్ నాయక్ పాల్గొనడం జరిగింది.

లయన్స్ క్లబ్ సేవలు విస్తృత పరుస్తాం

రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి దామోదర్ రెడ్డి


క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు : లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో చేపడుతున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వి. దామోదర్ రెడ్డి తెలిపారు. క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న క్లబ్ సభ్యులకు ఆయన అభినందించారు. ప్రముఖ వైద్యులు లయన్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా పట్టణంలోని కళ్యాణి గార్డెన్ లో జరిగిన లయన్స్ క్లబ్ సమీక్ష సమావేశంలో డాక్టర్ మహేశ్వర్ రెడ్డిని.. ట్రస్మ అధ్యక్షులుగా ఎన్నికైన చుక్కా అల్లాజీ గౌడ్ లయన్స్ క్లబ్ బృందం ఘనంగా సన్మానించింది.. ఈ సందర్భంగా డాక్టర్ వి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తిలో .. ఉద్యోగ వృత్తిలో గాని ప్రజలతో సత్సంబంధాలు ఉన్నవారు ప్రజల అభిమానం చురుగొన్నవారు సమాజంలో ఎల్లప్పుడూ గుర్తింపబడతారని ఆయన అన్నారు. రిటైరైన లయన్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి ఆమనగల్లు లయన్స్ క్లబ్ సేవల కోసం తమ సమయాన్ని పూర్తిగా కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు జి చెన్న కిషన్ రెడ్డి, జూలూరు రమేష్ బాబు, క్లబ్ అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ, క్లబ్ కార్యదర్శి గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గంప శ్రీను, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్లు బి. రామచంద్ర రెడ్డి, ఏం చంద్రశేఖర్, ఎం అంజయ్య, జూలూరి రమేష్, నటరాజ్ యాదయ్య, విష్ణువాస్ రెడ్డి, కే రాంరెడ్డి, బి వెంకటేష్, జూలూరీ లింగయ్య, డాక్టర్ ఈ కృష్ణ, డాక్టర్ శ్రీనివాసులు, డి మోహన్ రెడ్డి, పసుల లక్ష్మారెడ్డి, పి వెంకట్ రెడ్డి, కర్నాటి కొండల్ రెడ్డి, కే గోవర్ధన్ రెడ్డి, వెంకటస్వామి, పసుల నర్సింహారెడ్డి, పాండు రెడ్డి, రాజేందర్, వెంకటేష్, బిచ్చ నాయక్, పాపిశెట్టి రాము, సంపత్, ఏలే శివకుమార్, కె వెంకటయ్య, అంజిరెడ్డి, గుజ్జరి నరసింహ, క్లబ్ పి ఆర్ ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.





అనంతారం పంచాయతీ నిధులు రూ.12 లక్షలు ఎక్కడికి మళ్లాయి?


- **ఎనిమిది నెలల్లో రూ.12 లక్షల ఖర్చు.. అభివృద్ధి పనుల జాడేది?**
- **22 నెలల ప్రత్యేక అధికారి పాలనపై అనేక అనుమానాలు.. ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లోకి ప్రజాధనం బదిలీ అయ్యిందా? ఒక్కో రూపాయికి లెక్క చెప్పాల్సిందే!**
- **బ్యాంకు స్టేట్‌మెంట్లు, జీఎస్టీ బిల్లులు, వోచర్లు బయటపెట్టాలి.. జిల్లా అధికారుల సమగ్ర విచారణకు గ్రామస్థుల డిమాండ్**

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-గ్రామ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పంచాయతీ నిధుల వినియోగంపై అనంతారం గ్రామంలో తీవ్ర చర్చ జరుగుతోంది. సుమారు 22 నెలల ప్రత్యేక అధికారి పాలనలో గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు ఏ మేరకు ఖర్చయ్యాయి? అభివృద్ధి పనుల రూపంలో ఎంత మేరకు ఫలితాలు కనిపించాయి? ఖర్చు చేసిన నిధులకు సంబంధించిన బిల్లులు, వోచర్లు ఎక్కడున్నాయి? అనే ప్రశ్నలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కేవలం ఎనిమిది నెలల వ్యవధిలోనే పంచాయతీ నిధుల నుంచి సుమారు రూ.12 లక్షలు ఖర్చయినట్లు లావాదేవీల వివరాలు సూచిస్తున్న నేపథ్యంలో ఆ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలనే డిమాండ్ పెరుగుతోంది.









"ఎనిమిది నెలల్లో రూ.12 లక్షలు.. ఖర్చుల వివరాలేవీ"?

గ్రామస్థులు వెల్లడించిన వివరాల ప్రకారం, 2024 ఫిబ్రవరి 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు నిర్వహించిన ఎనిమిది నెలల కాలంలో అనంతారం గ్రామ పంచాయతీ నిధుల నుంచి సుమారు రూ.12 లక్షలు ఖర్చయినట్లు పేర్కొంటున్నారు. అయితే ఈ మొత్తం ఏయే పనులకు వినియోగించారు? గ్రామంలో ఎక్కడ అభివృద్ధి పనులు చేపట్టారు? ఏయే వస్తువులు కొనుగోలు చేశారు? ఎవరికి ఎంత చెల్లించారు? అనే వివరాలు పూర్తిస్థాయిలో ప్రజలకు తెలియాల్సి ఉందని గ్రామస్థులు కోరుతున్నారు.

"ప్రైవేటు ఖాతాల్లోకి చెల్లింపులు జరిగాయా"?

పంచాయతీకి సంబంధించిన వస్తువులు కొనుగోలు చేసినా, పనులు చేపట్టినా నిబంధనల ప్రకారం సంబంధిత వెండర్లు లేదా కాంట్రాక్టర్ల ఖాతాలకు చెల్లింపులు జరగాలి. అయితే కొందరు ప్రైవేటు వ్యక్తులు, పరిచయస్తుల బ్యాంకు ఖాతాల్లోకి పంచాయతీ నిధులు బదిలీ అయ్యాయనే ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? ఎవరెవరి ఖాతాల్లోకి నగదు బదిలీ అయింది? ఏ పనుల కోసం చెల్లింపులు చేశారు? సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

"ప్రతి రూపాయికి జీఎస్టీ బిల్లు చూపించాలి"!

రూ.12 లక్షల ఖర్చులకు సంబంధించిన ప్రతి చెల్లింపునకు జీఎస్టీ బిల్లులు, వోచర్లు, పని ఉత్తర్వులు, కొలతల పుస్తకాలు (ఎంబీ రికార్డులు), బ్యాంకు లావాదేవీల వివరాలను గ్రామ ప్రజల ముందు ఉంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కేవలం ఖర్చుల వివరాలు నమోదు చేయడం సరిపోదని, ఆ ఖర్చుతో గ్రామానికి కలిగిన ప్రయోజనం ఏమిటో కూడా వివరించాలని కోరుతున్నారు.

"కేంద్ర నిధులే కాదు.. ఇతర ఆదాయాల లెక్కలూ కావాలి"!

పంచాయతీకి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఇంటి పన్నులు, ఇతర పంచాయతీ ఆదాయాలు, ప్రభుత్వ గ్రాంట్లు, వాటి ఖర్చుల వివరాలను కూడా వెల్లడించాలని గ్రామస్థులు అంటున్నారు. బేసిక్ గ్రాంట్, టైడ్ గ్రాంట్ రూపంలో వచ్చిన నిధులు ఎక్కడెక్కడ వినియోగించారో పూర్తి లెక్కలు బయటపెట్టాలని కోరుతున్నారు.

"గ్రామసభలో ప్రశ్నించినా.. స్పష్టత ఎక్కడ"?

ఇటీవల నిర్వహించిన గ్రామసభలోనూ పంచాయతీ నిధుల ఖర్చుపై గ్రామస్థులు ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ, తమకు పూర్తిస్థాయి వివరాలు అందలేదని స్థానికులు చెబుతున్నారు. ప్రజాధనానికి ప్రజలే జవాబుదారులని, గ్రామ పంచాయతీ నిధుల వినియోగంపై పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని వారు పేర్కొంటున్నారు.

"గ్రామస్థుల ప్రధాన డిమాండ్లు ఇవే"!

- 2024 ఫిబ్రవరి 2 నుంచి 2025 డిసెంబర్ 22 వరకు ప్రత్యేక అధికారి పాలనకు సంబంధించిన పూర్తి బ్యాంకు స్టేట్‌మెంట్లు వెల్లడించాలి.
- 2024 ఫిబ్రవరి 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఖర్చయినట్లు చెబుతున్న రూ.12 లక్షల పూర్తి వివరాలు బయటపెట్టాలి.
- నగదు బదిలీ జరిగిన వ్యక్తులు, సంస్థల పేర్లు, చెల్లింపుల కారణాలు వెల్లడించాలి.
- ప్రతి ఖర్చుకు సంబంధించిన జీఎస్టీ బిల్లులు, వోచర్లు, పని ఉత్తర్వులు, ఎంబీ రికార్డులు చూపించాలి.
- 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఇంటి పన్నులు, ఇతర ఆదాయాల వినియోగంపై లెక్కలు ప్రకటించాలి.
- జిల్లా పంచాయతీ అధికారులు సమగ్ర విచారణ జరిపి, నిధుల వినియోగంలో అవకతవకలు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.

"ప్రజాధనం.. ప్రజలకే లెక్క చెప్పాలి"!

గ్రామ పంచాయతీకి వచ్చిన ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధి కోసమే వినియోగించాలి. నిధుల ఖర్చుపై ప్రశ్నించడం గ్రామస్థుల హక్కు కాగా, వాటికి ఆధారాలతో సమాధానం చెప్పడం సంబంధిత అధికారుల బాధ్యత. అనంతారం పంచాయతీలో 22 నెలల ప్రత్యేక అధికారి పాలనలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

ఇర్విన్ ప్రభుత్వ ఆసుపత్రిలో మారని డాక్టర్ తీరు.. నర్సులే దిక్కు

క్రైమ్ మిర్రర్, ఆమనగల్లు (మాడుగుల): మాడుగుల మండల పరిధిలోని ఇర్విన్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల నిర్వహణపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత కలిగిన వైద్యులు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని స్థానికులు, రోగులు ఆరోపిస్తున్నారు. డ్యూటీ సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సులే రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా డ్యూటీ డాక్టర్ విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, నెలలో రెండు మూడు రోజులు మాత్రమే ఆసుపత్రికి వచ్చి మిగతా రోజుల్లో అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ నెల మొత్తం విధులకు హాజరైనట్లు అటెండెన్స్ నమోదు అవుతోందని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ జీతం పొందుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాల్సిన వైద్యులు ప్రైవేటు ఆసుపత్రుల్లో సేవలు అందిస్తున్నారనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఆసుపత్రి డ్యూటీ అటెండెన్స్ రికార్డుల వివరాలు అడిగినప్పుడు నిబంధనలు అనుమతించవంటూ బాధ్యతారహితంగా సమాధానాలు చెబుతున్నారని, నర్సు కృపా వ్యవహారశైలిపై కూడా ఫిర్యాదులు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు సరైన వైద్యం అందకపోతే వారు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి



ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వైద్యుల గైర్హాజరు, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వంటి అంశాలు నిజమైతే ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. తెలంగాణ ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. ఇర్విన్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల హాజరు రికార్డులు, బయోమెట్రిక్ వివరాలు, డ్యూటీ రోస్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే సస్పెన్షన్ విధించాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులు పేద ప్రజలకు ప్రాణాధారంగా నిలవాలి తప్ప నిర్లక్ష్యానికి నిలయాలుగా మారకూడదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి ఇర్విన్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను గాడిలో పెట్టాలని ప్రజలు, మాడుగుల మండల ప్రజలు కోరుతున్నారు.

పట్టభద్రుల ఓటరు జాబితా రూపకల్పనను గడువులోగా పూర్తి చేయాలి

- నాగర్‌కర్నూల్ జిల్లాలో 43,653 మంది పట్టభద్రుల ఓటర్ల నమోదు
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్
- ఈ నెల 25న ముసాయిదా జాబితా.. డిసెంబర్ 30న తుది జాబితా విడుదల

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి నియోజకవర్గాల ఓటరు జాబితా రూపకల్పన ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాల తయారీలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటరు జాబితాల డి-నోవో (కొత్తగా) రూపకల్పన ప్రక్రియలో ఇప్పటివరకు సాధించిన పురోగతిపై కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఓటరు జాబితా పరిశీలకులు పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అదనపు కలెక్టర్ బి. చెన్నయ్యతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటివరకు మొత్తం లి43,653 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారనిలి తెలిపారు. వీరిలో అందిన దరఖాస్తుల్లో 43,598 దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించగా, మరో 55 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిశీలించి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో పట్టభద్రుల ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా ఈ నెల 25వ తేదీన ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం అభ్యంతరాలు, ఇతర నిర్ణీత ప్రక్రియలను పూర్తి చేసి డిసెంబర్ 30వ తేదీన తుది పట్టభద్రుల ఓటరు జాబితాను ప్రకటించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పట్టభద్రుల ఓటరు నమోదుకు ఫారం-18, ఉపాధ్యాయుల ఓటరు నమోదుకు ఫారం-19 ద్వారా అందిన దరఖాస్తులను సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సహా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారుల విద్యార్హతలు, సాధారణ నివాసం, ఉపాధ్యాయుల బోధనా అనుభవం, సంబంధిత విద్యాసంస్థల ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హతలను నిర్ధారిస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు, ఉపాధ్యాయుడికి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బహిరంగ ప్రకటనలు, వార్తాపత్రికల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించామని తెలిపారు. సంబంధిత విద్యాసంస్థలు, ఇతర భాగస్వామ్య వర్గాల సహకారం తీసుకుంటూ దరఖాస్తుల పరిశీలన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సామూహికంగా సమర్పించే దరఖాస్తులను సైతం వ్యక్తిగతంగా పరిశీలించి, ప్రతి దరఖాస్తుదారుడి అర్హతను స్వతంత్రంగా ధ్రువీకరించిన తర్వాతే ఆమోదిస్తున్నామని వివరించారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ మొత్తం ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఎన్నికల విభాగం డిప్యూటీ సూపరింటెండెంట్ కల్పన తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం: టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు: షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం, పార్టీ తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ భరోసా ఇచ్చారు. మైసిగండి గ్రామానికి చెందిన మాలే రాఘవులు, రజిత దంపతుల నివాసంలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లోని విలువైన సామాగ్రి, నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు అగ్నికి ఆహుతయ్యాయి.విషయం తెలుసుకున్న అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు, జీపీఓ, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి దగ్ధమైన ఇంటిని పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తన సొంత నిధుల నుంచి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5,000 బాధితులకు అందజేశారు.ఘటనపై కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఫోన్‌లో స్పందించారు. బాధిత కుటుంబానికి తక్షణమే తగిన సహాయం అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అంతేకాకుండా, బాధితులకు ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమ జవహర్‌లాల్ నాయక్, ఉపసర్పంచ్ హీరా సింగ్ నాయక్, ఏఈ నరేందర్, సింగిల్ విండో డైరెక్టర్ స్టాలిన్ కిషన్ నాయక్, జీపీఓ మహేష్, పంచాయతీ కార్యదర్శి జంగయ్య, నాయకులు రెడ్డి నాయక్, చందన్ సింగ్ నాయక్, సత్తయ్య గౌడ్, శేషయ్య గౌడ్, రమేష్, తులసిరాం, నరేష్, బాబూలాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించిన వేనేపల్లి గణేష్ రావు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండల కేంద్రానికి చెందిన మెరిగా నాగమ్మ (80) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు వేనేపల్లి గణేష్ రావు, మాజీ సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లాగౌడ్, గ్రామ ఉపసర్పంచ్ బండపల్లి భాస్కర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నాగమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసి, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బండపల్లి జంగయ్య, వార్డు సభ్యులు సుమన్, అక్కి మురళీగౌడ్, నారమోని జంగయ్య, బండపల్లి శివకుమార్, లట్టుపల్లి మురళి, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి ఎల్లికంటి మురళీగౌడ్, పరికి కృష్ణ, బాషమోని కృష్ణ, దామోదర్, తిమ్మయ్య, భాషమోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులు విద్యాపరమైన పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): విద్యార్థుల్లో విద్యాపరమైన ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో, శ్రీరామ్ గ్రూప్ సహకారంతో జిల్లేలగూడ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో విద్యా ప్రతిభను అభినందిస్తూ చెక్కును అందజేశారు. అనంతరం ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. మహేశ్వరం మండలంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం 2కోట్ల ప్రైజ్ మనీ అందించే లక్ష్యంతో విద్యార్థుల్లో విద్యాపరమైన పోటీ తత్వాన్ని, సాధించాలనే తపనను పెంపొందించాలని కోల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రక్షణ సేన మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా శ్రీనివాస్, శ్రీరామ్ గ్రూప్ రీజినల్ మేనేజర్ సోమ శ్రీధర్, యూత్ ప్రెసిడెంట్ కంచర్ల శివారెడ్డి, మేనేజర్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, డా. ఏం. స్వప్న, టిఆర్ఎస్ నాయకులు సుచరిత రెడ్డి, వినోద్, జూలా శివ యాదవ్, నర్సింలు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో నిర్వహించారు.

కోతుల స్థైర విహారం పై చర్యలు తీసుకోండి

ప్రజల ఇబ్బందులను తొలగించండి

క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లిమండల కేంద్రంలో కోతుల బెడద రోజు రోజుకూ తీవ్రమవుతోంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కోతులు వీధుల్లో స్థైరవిహారం చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గుంపులు గుంపులుగా పురవీధులలో సంచరిస్తూ ఇళ్లలోకి చొరబడటం, ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందర చేయడం, ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం వంటి ఘటనలతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కోతుల భయంతో నిత్యజీవిత కార్యకలాపాలు సైతం సజావుగా సాగని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం వేళ మహిళలు ఇంటి ముందు కళ్లాపి చల్లాలన్నా, ఇంటి పరిసరాలను శుభ్రం చేయాలన్నా కోతులు ఎక్కడి నుంచి వచ్చి మీద పడతాయోనని భయపడుతున్నారు. కోతులు మూగజీవాలే అయినప్పటికీ, అవి గుంపులుగా దాడి చేస్తే మనుషులకు తీవ్ర గాయాలు కలిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కోతుల బెడదతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యపై ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ప్రమాదకర సంఘటన జరిగిన తర్వాతే అధికారులు స్పందిస్తారా...? ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత లేదా...? అంటూ నిలదీస్తున్నారు. కోతుల బెడదను అరికట్టేందుకు సంబంధిత మండల, గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతాలకు తరలించేలా అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి, సమస్యను తీవ్రంగా పరిగణించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ధూపదీప నైవేద్య పథకం ఆలయాల్లో దేవాదాయ శాఖ అధికారిణి ఆకస్మిక తనిఖీలు

ప్రతి ఆలయంలో నిత్యం ధూపదీప నైవేద్యాలు తప్పనిసరిగా నిర్వహించాలి

అర్చకులకు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరి కీలక సూచనలు

వనపర్తి, నవంబర్ 18 (క్రైమ్ మిర్రర్): వనపర్తి జిల్లా పరిధిలో ధూపదీప నైవేద్య పథకం కింద కొనసాగుతున్న దేవాలయాల్లో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో జరుగుతున్న నిత్య పూజా కార్యక్రమాలు, ధూపదీప నైవేద్య పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతిరోజూ పూజలు.. నైవేద్య కార్యక్రమాలు తప్పనిసరి ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఆలయంలో ప్రతిరోజూ నిత్యం ధూపదీప నైవేద్య కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని అర్చకులకు స్పష్టం చేశారు. భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా ఆలయాల్లో పూజా కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని సూచించారు. పథకం లక్ష్యాలకు



అనుగుణంగా అర్చకులు బాధ్యతగా వ్యవహరించాలని, ఆలయాల్లో నిత్య పూజా విధానాలు సక్రమంగా అమలయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.వి. లక్ష్మీకాంతాచార్యులు. ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీకాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో వైభవంగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు

ఒకేసారి అభిషేకాల్లో పాల్గొన్న 200 మంది స్వాములు

50 మంది కన్నెస్వాముల పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణ

పెబ్బేరులో దీక్షలో ఉన్న 320 మంది అయ్యప్ప స్వాములు

వనపర్తి నవంబర్ 18 (క్రైమ్ మిర్రర్): కార్తీకమాసం సందర్భంగా వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో అయ్యప్ప నామస్మరణ మార్మోగింది. పట్టణంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక బుధవారం పురస్కరించుకొని స్వామివారికి పంచామృత అభిషేకాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు.



200 మంది స్వాములు ఒకేసారి అభిషేకాల్లో పాల్గొనడం విశేషం

ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది అయ్యప్ప స్వాములు ఒకేసారి పంచామృత అభిషేకాలు నిర్వహిస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అయ్యప్ప భక్తిగీతాలు, శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

50 మంది కన్నెస్వాముల సందడి.. ప్రత్యేక ఆకర్షణ

సుమారు 50 మంది కన్నెస్వాములు అభిషేక కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారిగా ఇంత పెద్ద సంఖ్యలో కన్నెస్వాములు ఒకేసారి పంచామృత అభిషేకాల్లో పాల్గొనడంతో భక్తుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

పెరుగుతున్న అయ్యప్ప దీక్షాపరుల సంఖ్య.. ప్రస్తుతం 320 మంది దీక్షలో

అయ్యప్ప స్వామిపై అచంచలమైన భక్తి విశ్వాసాలతో స్వాములు నియమ నిష్ఠలతో దీక్షలు చేపడుతూ ప్రతిరోజూ భజనలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పెబ్బేరులో రోజురోజుకూ దీక్ష స్వీకరిస్తున్న స్వాముల సంఖ్య పెరుగుతోందని, ప్రస్తుతం సుమారు 320 మంది అయ్యప్ప స్వాములు దీక్షలో ఉన్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఆధ్యాత్మిక కార్యక్రమానికి సహకరించిన ఆలయ



కమిటీకి కృతజ్ఞతలు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇంతటి వైభవమైన అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు, గురుస్వాములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

యాదవుల సదర్ సమ్మేళనం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న యాదవులు

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా, పుట్టపాక గ్రామంలోని గాంధీ పార్క్ వేదికగా సాయంత్రం యాదవ్స్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు అత్యంత ఉత్సాహంగా, వైభవంగా జరిగాయి. ప్రత్యేకంగా అలంకరించిన దున్నపోతుల వేషధారణ, యాదవ బంధుమిత్రుల సందడి వేడుకకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.?ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ హాజరయ్యారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, యాదవ సంఘం నాయకులు, కొత్త మహేష్ యాదవ్ మరియు




చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని జయప్రదం చేశారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా భరోసా

నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్‌కర్నూల్): రాష్ట్రంలోని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలుపై సమీక్షించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ దేవసహాయం, సీపీఓ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పథకం అమలుకు అదనపు కలెక్టర్ దేవసహాయంను నోడల్ అధికారిగా నియమించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీఓల ఆధ్వర్యంలో, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీల ద్వారా లబ్ధిదారుల నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. పథకం అమలుపై ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు మండల, వార్డు స్థాయి అధికారులకు ప్రామాణిక కార్యాచరణ విధానంపై శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. నమోదు ప్రక్రియ సులభతరం చేసేందుకు ఎంపీడీఓలు, మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. జిల్లాలోని ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్, ప్రింటర్, స్కానర్ వంటి సాంకేతిక సదుపాయాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో అర్హులైన ప్రతి కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, ఎవరూ మిగిలిపోకుండా నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

బీసీ ఉద్యమానికి అక్షర రూపం.. కృష్ణ యాదవ్ వ్యాసాల సంకలనం ఆవిష్కరణ



కల్వకుర్తిలో 'బీసీ హక్కుల సాధనలో అక్షర పోరాటం' పుస్తకావిష్కరణ

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: బీసీల హక్కుల సాధన కోసం సాగించిన భావజాల పోరాటానికి అక్షర రూపం లభించింది. బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ వివిధ పత్రికల్లో ప్రచురించిన వ్యాసాలను సంకలనం చేసి రూపొందించిన 'బీసీ హక్కుల సాధనలో అక్షర పోరాటం' పుస్తకాన్ని బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఐబీ గెస్ట్‌హౌస్‌లో ఘనంగా ఆవిష్కరించారు. బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో రాజేందర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కౌన్సిలర్లు, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. వారి సమక్షంలో పుస్తకాన్ని ఆవిష్కరించి రచయిత బూరుగుపల్లి కృష్ణ యాదవ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బీసీల హక్కులు, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా, ఉద్యోగ రంగాల్లో సముచిత అవకాశాల సాధన కోసం నిరంతరం చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పత్రికల్లో ప్రచురితమైన వ్యాసాలను పుస్తక రూపంలో తీసుకురావడం ద్వారా బీసీ ఉద్యమ ఆలోచనలు, హక్కుల సాధన లక్ష్యాలు మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, పెద్దయ్య యాదవ్, కౌన్సిలర్ బోడో నరసింహ, గంగాధర్ చారి, గణేష్, రాజు, భాను, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా ధీమా.. నేటి నుంచి వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు



క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు : కుటుంబానికి ఆధారమైన పెద్దదిక్కును కోల్పోయి ఆర్థికంగా చితికిపోయే పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని' తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా గురువారం ఈ పథకం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఆమనగల్లు పురపాలక సంఘం పరిధిలోని 15 వార్డుల్లో అర్హుల నమోదుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి బుధవారం ప్రకటన విడుదల చేశారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నాలుగు వారాల పాటు వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 1.15 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే ఈ పథకంలో 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న ప్రధాన సంపాదనాపరుడికి వర్తిస్తుంది. దురదృష్టవశాత్తు ఆయన మరణిస్తే ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందుతుంది. ఇందుకోసం లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని, పూర్తి ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. రేషన్ కార్డు ఉన్నవారితో పాటు లేని అర్హులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, బీమా ఎవరి పేరు మీద చేయాలి, నామినీ ఎవరనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఉండేందుకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి ఆన్‌లైన్ నమోదుపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ డీడీ కె. సురేష్ మాట్లాడుతూ.. వార్డు స్థాయి శిబిరాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, గడువులోగా పేర్లు నమోదు చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమలు ఎవరి కోసం? స్థానిక యువతకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వడం లేదు?



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, పరిశ్రమల ద్వారా స్థానిక ప్రజలకు ఎంత ప్రయోజనం కలుగుతోందో ప్రజలకు సమాధానం చెప్పాలని బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర పిఎసి సభ్యులు, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం వేలాది మంది యువత డిగ్రీ, పీజీ, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేస్తున్నప్పటికీ ఉద్యోగాలు లభించక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక పారిశ్రామిక విజన్ అవసరం! ఉమ్మడి ఖమ్మం: వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, పత్తి, అటవీ ఉత్పత్తులు, కోల్డ్ స్టోరేజ్ పరిశ్రమలను ప్రోత్సహించాలి. ఉమ్మడి వరంగల్: టెక్స్‌టైల్, గార్మెంట్స్, ఐటీ, తయారీ రంగాలను అభివృద్ధి చేసి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా స్థానిక యువతకు మరిన్ని ఉద్యోగాలు కల్పించాలి. ఉమ్మడి నల్గొండ: సిమెంట్, నిర్మాణ రంగం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను విస్తరించాలి.

ప్రభుత్వానికి ఐదు సూటి ప్రశ్నలు:

మూడు ఉమ్మడి జిల్లాల్లో ప్రస్తుతం ఎన్ని పరిశ్రమలు ఉన్నాయి? వాటిలో ఎంతమంది స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించారు? పరిశ్రమల పెట్టుబడులు, ఉద్యోగుల వివరాలను ప్రజలకు ఎందుకు వెల్లడించడం లేదు? మూతపడిన పరిశ్రమలను తిరిగి ప్రారంభించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు? కొత్త పరిశ్రమల స్థాపనకు ఐదేళ్ల ప్రత్యేక ప్రణాళిక ఎందుకు ప్రకటించడం లేదు?

ప్రభుత్వానికి ప్రధాన డిమాండ్లు:

మూడు జిల్లాల్లోని పరిశ్రమల సంఖ్య, పెట్టుబడులు, ఉద్యోగుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలి. స్థానిక అర్హత కలిగిన యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించే చట్టబద్ధమైన విధానం రూపొందించాలి. కొత్త పరిశ్రమలు స్థాపించడంతో పాటు మూతపడిన పరిశ్రమలను పునరుద్ధరించాలి. నిరుద్యోగ యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. మహిళలకు ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలి. రైతులకు మార్కెట్ కల్పించే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. పరిశ్రమల కోసం భూములు కేటాయించే సమయంలో రైతుల ప్రయోజనాలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ: మూడు ఉమ్మడి జిల్లాల పారిశ్రామిక పరిస్థితిపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష నిర్వహించి, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. పరిశ్రమల సంఖ్య, స్థానిక ఉద్యోగుల వివరాలు, భవిష్యత్తు పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన లక్ష్యాలతో కూడిన సమగ్ర నివేదికను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించే విషయంలో ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యం వీడి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని హెచ్చరించారు. మా పోరాటం పరిశ్రమలకు వ్యతిరేకం కాదు... స్థానిక యువతకు అన్యాయం జరగకూడదన్నదే మా ప్రధాన డిమాండ్! పరిశ్రమలు మన ప్రాంతంలో... ఉద్యోగాలు మన యువతకు... సంపద మన జిల్లాలకు! డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ వరంగల్--ఖమ్మం--నల్గొండ ఉమ్మడి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

రాహుల్ గాంధీకి మతిభ్రమించింది.

హిందువునని చెప్పకోవడం సిగ్గుచేటు..

బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్..

జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్): రామాయణం కల్పితం అంటూ రామసేతు మానవ నిర్మితం అంటూ సుప్రీంకోర్టులో కేసును వాదించడానికి 36 మంది లాయర్లను మార్చిన సోనియాగాంధీ తనయుడు రాహుల్ గాంధీ నేను హిందు కుటుంబానికి చెందిన వాడను అంటూ ప్రకటించడం సిగ్గుచేటని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. రాహుల్ గాంధీ మెజార్టీ హిందువుల 500 ఏళ్ల రామ మందిరం నిర్మాణం కల సాకారం అయి మూడేళ్లు దాటిన ఇప్పటివరకు ఎందుకు రామ మందిరం దర్శనానికి వెళ్లలేదని బాబర్ సమాధిని దర్శించడానికి సోనియా,రాహుల్ గాంధీలకు సమయం దొరికింది కానీ అయోధ్యలోని భవ్యమైన దివ్యమైన రాంలల్లాను దర్శించడానికి సమయం దొరకలేదా అంటూ ప్రశ్నించారు. భోజనం చేసే సమయంలో తన తల్లి సోనియా తన తండ్రి రాజీవ్ గాంధీ తొడల పైన కూర్చునేదని ఇంటి గుట్టు రట్టు చేసిన రాహుల్ ఇలాంటి విషయాల్లో హిందువులలో స్వేచ్ఛ లేదని శివపార్వతుల ఫోటోతో పోల్చడం సిగ్గుచేటని అన్నారు. దేవతలు అంటే అవతార పురుషులని వారు చేసేవి లీలలనే సత్యాన్ని గ్రహించకుండా రాహుల్ మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజీవ్ గాంధీని శివునితో పోల్చిన రాహుల్ గత పదేళ్ల క్రితం సోనియాగాంధీ వారణాసిలో రోడ్ షో చేస్తున్న సమయంలో షెడ్యూల్ ప్రకారం కాశీ విశ్వేశ్వరుని దర్శనానికి వెళ్లాల్సి ఉన్నా అనారోగ్యం సాకుతో దర్శనం రద్దు చేసుకున్న సోనియా ఇప్పటివరకు ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. రాజీవ్,సోనియా గాంధీల వ్యక్తిగత విషయాలను బహిరంగపరిచిన రాహుల్ నోటి దూలను కవర్ చేసుకోవడానికి శివపార్వతుల ప్రతిమను షేర్ చేయడం దుర్మార్గమని ఇది కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీయటమేనని అన్నారు. లోక కళ్యాణం కోసం శివుడు హాలాహలం మింగాడని మరి రాజీవ్ గాంధీ అలాంటి పని చేశాడా అని అన్నారు. పార్లమెంటు సాక్షిగా హిందూ దేవి దేవతలను హింసావాదులనీ అందుకే శివుడి చేతిలో త్రిశూలం రాముడి చేతిలో బాణం కృష్ణుని చేతిలో సుదర్శన చక్రం ఉంటుందని వ్యాఖ్యానించిన రాహుల్ ఇలాంటి ప్రకటనలతో రాజకీయ అజ్ఞాని అని నిరూపించుకున్నాడని ఎద్దేవా చేశారు. రెండు రోజుల అమెరికా పర్యటనకు వెళ్లిన రాహుల్ కొలంబియా యూనివర్సిటీ విద్యార్థులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో భారత్ ఆర్థికంగా చాలా బలహీన దశలో ఉందని నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని వ్యాఖ్యానించడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 11 వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను నరేంద్ర మోడీ గారు నాలుగవ స్థానంలోకి తీసుకు వచ్చారని గతంలో కంటే భారత దేశంలో పేదరికం 25% తగ్గిందని ప్రపంచ గణాంకాలు చెబుతున్న సమయంలో విదేశీ గడ్డపై స్వదేశీ పరువు తీసే వ్యాఖ్యలు చేయడం అతని అవివేకానికి నిదర్శనమని అతనిని దగ్గరలోని పిచ్చాసుపత్రిలో చేర్పించాలని అన్నారు.



ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మరో ముందడుగు

చెంచువాడ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ

విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంతో నూతన తరగతి గదుల ఏర్పాటు

వనపర్తి నవంబర్ 18 క్రైమ్ మిర్రర్): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ చెంచువాడ పాఠశాల అభివృద్ధికి మరో ముందడుగు వేసింది. పెబ్బేరు పట్టణ పరిధిలోని ఎంపీపీఎస్ పెబ్బేరు (చెంచువాడ) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం బుధవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో వారికి మెరుగైన విద్యా వసతులు కల్పించాలనే లక్ష్యంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందించవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

భూమిపూజలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పార్వతి శివసాయి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ సుమిత్ర ఎల్లారెడ్డి, ఏఈ కవీశ్వర్ రెడ్డి, మండల విద్యాధికారి ఎస్. జయరాములు, పెబ్బేరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. నరసింహ గౌడ్, ఏడో వార్డు కౌన్సిలర్ శివసాయి, నాలుగో వార్డు కౌన్సిలర్ దాసరి జమ్ములమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి చిన్నరాములు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ఓవరాల్ ఛాంపియన్లుగా ఎంజేపీటి కార్వన్ -మాలక్పేట విద్యార్థులు

ఎంజేపీటీ ప్రిన్సిపల్ శ్వేత

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ప్రిన్సిపల్ శ్వేత అన్నారు. షామీర్పేటలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆరు రోజులుగా జరిగిన హైదరాబాద్– మేడ్చల్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ముగిసాయి. అండర్ –14, అండర్ –17 విభాగంలో విజేత చెట్లకు ఆ పాఠశాలల రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్లు రాజేష్, గౌతమ్ కుమార్ రెడ్డి లు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతులమీదుగా ప్రశంస పత్రాలు, జ్ఞాపికాలను అందజేసి విద్యార్థులను అభినందించారు.మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మలక్ పేట్ మరియు కార్వాన్ స్కూల్ క్రీడ కార్యక్రమంలో భాగంగా

దేశ్ముఖి క్యాంపస్ నుండి

అండర్ –17 విభాగంలో 100 మీటర్స్, ప్రథమ బహుమతి,600 మీటర్లు ద్వితీయ బహుమతి, 800 మీటర్ల విభాగంలో తృతీయ బహుమతి బి.సంతోష్ అందుకోవడం జరిగింది. అలాగే టీ .అరవింద్ షాట్ పుట్ ప్రథమ బహుమతి

అందుకోవడం జరిగింది.



అండర్ –14 విభాగంలో యు. వెంకటేష్, షార్ట్ పుట్ ప్రథమ బహుమతి, అలాగే 600 మీటర్లు ప్రథమ బహుమతి, 60 మీటర్ల విభాగంలో ద్వితీయ బహుమతి లాంగ్ జంప్ ద్వితీయ బహుమతి, ఇండివిజువల్ చాంపియన్షిప్ గా నిలిచారు. అదేవిధంగా అండర్–14 విభాగంలో కబడ్డీ ఆటలో ప్రథమ స్థానం, ఖోఖో ప్రథమ బహుమతి, అండర్ 14 విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకోవడం జరిగింది. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేత విద్యార్థులను అభినందించారు. క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. రాష్ట్ర అంతర్జాతీయ స్థాయిలో కూడా క్రీడల్లో రాణించి పాఠశాలకు, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ రవి శేఖర్, డిప్యూటీ వార్డెన్ జ్యోత్స్నదేవి, పీఈటి లు పొనుగోటి హేమంత్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మర్రి లక్ష్మమ్మ లేఅవుట్ మాస్టర్ ప్లాన్ రోడ్డును ఎందుకు అడ్డుకుంటారు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మర్రి లక్ష్మమ్మ లేఅవుట్‌లో మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణాన్ని ఎందుకు అడ్డుకుంటారని, మీ అనుచరులకు సంబంధించిన ప్లాట్లు, ఇళ్లు ఈ రోడ్డు పరిధిలో ఉన్నాయనే కారణంతోనే అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారా అని ప్రశ్నించిన బోయపల్లి రాఘవేందర్ రెడ్డి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఈ రేడియల్ రోడ్డు నిర్మాణానికి 150 అడుగుల ప్రతిపాదన ఉండగా, అనంతరం 100 అడుగులకు తీర్మానం చేసి, చివరికి 60 అడుగుల రోడ్డుగా నిర్మాణం చేపట్టారు. అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన తర్వాత కూడా ఈ ప్రాంతానికి ఆశించిన అభివృద్ధి జరగలేదని, మరి ఇప్పుడు మళ్లీ ప్రజలకు ఉపయోగపడే మాస్టర్ ప్లాన్ రోడ్డుకు అడ్డంకిగా మారడం వెనుక కారణం ఏమిటని, రోడ్డు నిర్మాణం వల్ల టీడీఆర్ పరిధిలోకి వచ్చే భూములు, ఆస్తుల కారణంగా నష్టపోయే బాధితులకు ఈ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది. నష్టపోయే బాధితులకు న్యాయం జరిగేలా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన పరిష్కారం కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి ప్రయోజనాలను కాపాడేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఒకవైపు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైతే కొబ్బరికాయలు కొట్టి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములమని చెప్పుకుంటూ, మరోవైపు ప్రజలకు ఎంతో ఉపయోగపడే మాస్టర్ ప్లాన్ రోడ్డును అడ్డుకుంటానని చెప్పడం ద్వంద్వ వైఖరి కాద అని, వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైతే ఈ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నరసింహారెడ్డిని ఆహ్వానించి, పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవడానికి మేము ఉన్నామని, ప్రజా ప్రయోజనాలే మా ప్రాధాన్యత అని రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు : ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

- పలిమెల పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్
- పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం
- డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలపై నిరంతర నిఘా ఉండాలి
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బంది పట్టు సాధించాలి



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: పోలీస్ స్టేషన్ల పనితీరును మెరుగుపరచడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ పలిమెల పోలీస్ స్టేషన్‌ను వార్షికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని నిర్వహణ, పరిశుభ్రత, వివిధ రికార్డులు, విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణపై ఆరా తీశారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణ, సమస్యలు, సంక్షేమ అంశాలను తెలుసుకున్నారు.

పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం వద్దు

నేరాల నియంత్రణలో అప్రమత్తతతో పాటు కేసుల దర్యాప్తులో వేగం అత్యంత కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలిస్తూ నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచాలి

డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ ఉల్లంఘనల కట్టడికి పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని తెలిపారు.

ఆధునిక సాంకేతికతపై అవగాహన అవసరం

మారుతున్న నేరాల స్వరూపానికి అనుగుణంగా జజుచీూ 2.0, ఈ-సాక్ష్య, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు విధానాలపై సిబ్బంది పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తూ పోలీస్ శాఖపై విశ్వాసాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటిన ఎస్పీ

తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నాటిన మొక్కలను సంరక్షించేందుకు కూడా సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, పలిమెల ఎస్ఐ శశాంక్‌తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా కబడ్డీ పోటీల్లో బాలికల జట్టు క్రీడా ప్రతిభ

అజేయంగా నిలిచి అండర్-14 విభాగంలో నాగర్‌కర్నూల్‌కు మొదటి స్థానం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయిలో నిర్వహించిన అండర్-14 బాలికల కబడ్డీ టోర్నమెంట్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా జట్టు ఘన విజయం సాధించింది. పోటీల్లో ప్రారంభం నుంచి చివరి వరకు అద్భుతమైన ఆటతీరును కనబరిచిన బాలికలు ఒక్క మ్యాచ్‌లోనూ ఓటమి లేకుండా వరుస విజయాలను నమోదు చేసి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రత్యర్థి జట్లకు దీటుగా సమాధానమిస్తూ ప్రతి మ్యాచ్‌లోనూ సమిష్టి కృషి, పట్టుదల, క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. జట్టు సభ్యుల మధ్య సమన్వయం, గెలుపే లక్ష్యంగా సాగిన పోరాటం నాగర్‌కర్నూల్ జట్టును విజేతగా నిలిపింది. ఈ విజయంపై జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఏ. రమేష్ కుమార్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ బాలికల జట్టును అభినందించారు. క్రీడాకారిణులతో పాటు వారి విజయానికి కృషి చేసిన పీఈటీలను ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అతి చిన్న వయసులోనే హైకోర్టు న్యాయవాదిగా శ్రీ చక్రపాణి

- అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తూ, క్లిష్టమైన కేసులను సైతం అలవోకగా ఛేదిస్తున్న యువ న్యాయవాదికి అభినందనలు.!
- చిన్న వయసులోనే న్యాయ పోరాటంలో సంచలనం..
- పెద్ద కేసులను ఛేదిస్తున్న యువ హైకోర్టు న్యాయవాది.!

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: పట్టుదల, అంకితభావం, న్యాయశాస్త్రంపై అపారమైన పట్టు ఉంటే వయసుతో సంబంధం లేకుండా అత్యున్నత విజయాలను సాధించవచ్చని నిరూపిస్తున్నారు యువ హైకోర్టు న్యాయవాది పుల్లబోట్ల వి.ఎల్.ఎస్ శ్రీ చక్రపాణి అతి చిన్న వయసులోనే న్యాయవాద వృత్తిని ఎంచుకున్న ఆయన, నేడు ఉన్నత న్యాయస్థానంలో హై కోర్టు ఎన్నో క్లిష్టమైన, కీలకమైన కేసులను సమర్థవంతంగా వాదిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. న్యాయవాద వృత్తిలో అద్భుత ప్రతిభ సాధారణంగా న్యాయవాద వృత్తిలో అనుభవం గడించడానికి చాలా ఏళ్లు పడుతుంది.. కానీ పుల్లబోట్ల వి.ఎల్.ఎస్ శ్రీ చక్రపాణి తన పదునైన వాదనలతో, చట్టాలపై ఉన్న లోతైన అవగాహనతో అతి తక్కువ కాలంలోనే సీనియర్ న్యాయవాదుల సరసన నిలిచారు.. సివిల్, క్రిమినల్, రాజ్యాంగబద్ధమైన కీలక కేసులలో బాధితులకు న్యాయం చేకూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు..

కక్షిదారులకు భరోసా.. యువతకు ఆదర్శం

న్యాయస్థానంలో ఆయన వినిపించే బలమైన వాదనలు ఎందరో కక్షిదారులకు (క్లయింట్స్) కొండంత భరోసానిస్తున్నాయి.. సామాన్యులకు సత్వర న్యాయం అందాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషి పట్ల తోటి న్యాయవాదులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. చిన్న వయసులోనే ఇంతటి గొప్ప స్థాయికి చేరుకున్న పుల్లబోట్ల వి.ఎల్.ఎస్ శ్రీ చక్రపాణి నేటి యువతకు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు.. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు..

ఆయన ఇటీవల విజయం సాధించిన కేసు..

25 వేల వివాదంలో కీలకమైన న్యాయపరమైన ఉపశమనం. అడ్వకేట్ వి.ఎల్.ఎస్ శ్రీచక్రపాణి న్యాయవాద ప్రతిభను ప్రస్తావించాల్సి వచ్చినప్పుడు, తెలంగాణ హైకోర్టులో దాఖలైన డబల్యు.పి. నెం.35403 అఫ్ 2026 ప్రత్యేకంగా ప్రస్తావించదగిన కేసుగా నిలుస్తుంది.. సైబర్ నేరానికి సంబంధించిన దర్యాప్తులో భాగంగా ఒక విద్యార్థికి చెందిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఖాతా నిలిపివేయబడింది.. ఆ ఖాతాలోకి అనుమానాస్పద లావాదేవీ ద్వారా రూ.25,000 జమ అయినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.. అయితే, వివాదాస్పద మొత్తం రూ.25,000 మాత్రమే అయినప్పటికీ, మొత్తం బ్యాంకు ఖాతాను స్తంభింపజేయడంతో విద్యార్థి తన ఇతర చట్టబద్ధమైన ఆర్థిక లావాదేవీలను నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది.. ఈ నేపథ్యంలో పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన అడ్వకేట్ పుల్లబొట్ల వి.ఎల్.ఎస్ శ్రీచక్రపాణి, వివాదాస్పద మొత్తాన్ని మాత్రమే నిలుపుదల చేసి, మిగిలిన ఖాతా కార్యకలాపాలను కొనసాగించేందుకు అనుమతించాలనే కీలకమైన న్యాయపరమైన అంశాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.. ఈ వాదనలకు మద్దతుగా మద్రాస్, కేరళ, తెలంగాణ హైకోర్టులలో వెలువడిన ఐదు న్యాయపూర్వ తీర్పులను ఆధారాలుగా సమర్పించారు.. బ్యాంకు ఖాతాను పూర్తిగా స్తంభింపజేయడం కంటే, దర్యాప్తు ప్రయోజనాలను కాపాడుతూ వివాదాస్పద మొత్తానికే పరిమితి విధించడం సముచితమనే వాదనను సమర్థంగా వినిపించారు.. ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన ఆదేశం పిటిషనర్‌కు గణనీయమైన ఉపశమనాన్ని కల్పించింది.. రూ.25,000 మొత్తంపై లియన్ కొనసాగిస్తూ, మిగిలిన లావాదేవీల కోసం బ్యాంకు ఖాతాను తిరిగి వినియోగించుకునేందుకు అనుమతించాలని సంబంధిత బ్యాంకును హైకోర్టు ఆదేశించింది.. ఈ తీర్పు దర్యాప్తు ప్రయోజనాల పరిరక్షణతో పాటు వ్యక్తుల చట్టబద్ధమైన ఆర్థిక హక్కులను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది.. ఈ కేసులో శ్రీచక్రపాణి వినిపించిన వాదనల ప్రాధాన్యత ఇదే..



సుప్రీంకోర్టు స్థాయి న్యాయపరమైన అనుభవం..

శ్రీచక్రపాణి న్యాయవాద ప్రయాణంలో సుప్రీంకోర్టు అనుభవం కూడా ఒక ముఖ్యమైన అంశం.. భారత ప్రధాన న్యాయమూర్తి గా పనిచేసిన జస్టిస్ ఎన్.వి.రమణ కార్యాలయంలో ఇంటర్న్‌గా పనిచేసిన సమయంలో అడ్మిషన్ విషయాలపై సంక్షిప్త నోట్లు సిద్ధం చేయడం, బెయిల్ అంశాలు, ట్రాన్స్‌ఫర్ పిటిషన్లు, మధ్యవర్తిత్వ చట్టానికి సంబంధించిన నిబంధనలపై పరిశోధన చేయడం వంటి బాధ్యతలను నిర్వహించారు.. అలాగే, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ వద్ద కూడా ఇంటర్న్‌షిప్ ద్వారా న్యాయస్థాన కార్యకలాపాలపై విలువైన అనుభవాన్ని పొందారు.. అనంతరం అడ్వకేట్ ఎం.కె.జలీల్ వద్ద న్యాయవాద వృత్తికి సంబంధించిన అనుభవాన్ని పెంపొందించుకుని, గురుగ్రామ్‌లోని ఏస్ ఏ లా ఆఫీసుస్ సంస్థలో డిస్ప్యూట్ రేసొల్యూషన్ విభాగంలో అసోసియేట్‌గా పనిచేశారు.. ఈ అనుభవాలు వివాద పరిష్కారం, కేసుల పరిశీలన, న్యాయపరమైన వ్యూహరచన వంటి అంశాల్లో ఆయనకు ప్రాయోగిక అవగాహనను అందించాయి.